https://teluguislam.net



# మరణసమయంలో అవిశ్వాసి తిప్పలు

## 31వ అంశం :

అవిశ్వాసికి మరణ సమయంలో ఈ క్రింది పది రకాల శిక్షలు గాని వాటిలో కొన్ని గాని ఉంటాయి.

1. అవిశ్వాసి ప్రాణం తీయటానికి నల్లటి మొహాలతో అత్యంత భయంకరంగా ఉండే దైవదూతలు వస్తారు.
2. అవిశ్వాసి ప్రాణం తీసేదూతలు (ఆత్మను చుట్టుకొని తీసుకెళ్ళటం కోసం) తమ వెంట గోనెసంచి తీసుకొని వస్తారు.
3. ప్రాణం తీయకముందే దూతలు అవిశ్వాసిని "ఓ అపవిత్రాత్మా! ఈ శరీరం నుంచి బయటికి... దైవాగ్రహం వైపుకు పద" అని భయపెడ్తుంటారు.
4. అవిశ్వాసి ఆత్మను తీసేటప్పుడు దూతలు అతని మొహంమీద, వీపుమీద కొడ్తుంటారు.
5. అవిశ్వాసి ఆత్మను తీసేటప్పుడు దూతలు అతనికి అగ్నిశిక్ష 'శుభవార్త' కూడా వినిపిస్తారు.
6. చనిపోయేటప్పుడు అవిశ్వాసి ఆత్మ నుంచి ఈ భూమి మీద అత్యంత దారుణంగా కుళ్ళిన మృతదేహం నుంచి ఎలాంటి దుర్వాసన వస్తుందో అలాంటి వాసన వస్తుంది.
7. ఆ దుర్వాసన భరించలేక భూమ్యాకాశాల్లో ఉన్న ఇంకా వాటి మధ్యలో ఉన్న దైవదూతలందరూ అతనికి శాపనార్థాలు పెడతారు.
8. అవిశ్వాసి ఆత్మను శరీరం నుంచి బయటికి తీసిన తర్వాత దైవదూతలు దాన్ని మొదటి ఆకాశానికి (తీసుకెళ్ళి అక్కడి దారపాలకులకు) పరిచయం చేసి ద్వారం తెరువమని అడుగుతారు. కాని అక్కడి ద్వారపాలకులు ద్వారం తెరువటానికి నిరాకరిస్తారు.
9. అల్లాహ్ ఆజ్ఞ మేరకు ఆ అవిశ్వాసి ఆత్మ సిజ్జీన్‌లో నమోదు చేయబడుతుంది.
10. సిజ్జీన్‌లో నమోదు చేయటం అయిపోయిన తర్వాత అవిశ్వాసి ఆత్మను అత్యంత అవమానకరంగా మొదటి ఆకాశం నుంచి భూమిపైకి విసిరేయటం జరుగుతుంది.

**గమనిక:** పైన పేర్కొనబడిన శిక్షలన్నీ రాబోవు పుటల్లో ప్రస్తావించబడ్డాయి. అంశాల క్రింద పొందుపరచబడిన దివ్యఖుర్ఆన్ సూక్తుల్ని దైవప్రవక్త హదీసులను గమనించండి.

https://teluguislam.net



## 32వ అంశం :

అవిశ్వాసి ఆత్మను బయటికి తీయకముందే దైవదూతలు దానికి నరకప్రవేశ 'శుభవార్త' వినిపిస్తారు.

﴿الَّذِينَ تَتَوَفَّاهُمُ الْمَلَائِكَةُ ظَالِمِي أَنفُسِهِمْ فَأَلْقَوُا السَّلَمَ مَا كُنَّا نَعْمَلُ مِن سُوءٍ بَلَىٰ إِنَّ اللَّهَ عَلِيمٌ بِمَا كُنتُمْ تَعْمَلُونَ ○ فَادْخُلُوا أَبْوَابَ جَهَنَّمَ خَالِدِينَ فِيهَا فَلَبِئْسَ مَثْوَى الْمُتَكَبِّرِينَ ○﴾ (16:28-29)

దైవదూతలు ప్రపంచంలో తమ ఆత్మలకు అన్యాయం చేసుకుంటూ ఉన్నవారి ప్రాణాలు తీసినప్పుడు వారు (తలబిరుసుతనాన్ని విడిచిపెట్టి) వెంటనే పూర్తిగా లొంగిపోయి "మేము ఏ తప్పూ చేసి ఉండలేదు" అని అంటారు. దానికి దైవదూతలు "ఎందుకు చేసి ఉండలేదు! అల్లాహ్ మీ చేష్టలను బాగా ఎరుగును. ఇక పొండి. నరకద్వారాలలో దూరిపొండి. అక్కడనే మీరు శాశ్వతంగా ఉంటారు." అని అంటారు. కనుక యథార్థం ఏమిటంటే, గర్విష్టులకు లభించే నివాసం చాలా చెడ్డది.

(నహ్లసూరా 28,29 సూక్తులు)

## 33వ అంశం :

అవిశ్వాసి ఆత్మను తీసేటప్పుడు దూతలు వారికి చెంపదెబ్బలు కొడతారు. వారి వీపుల మీద కొరడాదెబ్బలు కొడ్తారు. దాంతోపాటు అగ్ని శిక్ష 'శుభవార్త' వినిపిస్తారు.

﴿وَلَوْ تَرَىٰ إِذْ يَتَوَفَّى الَّذِينَ كَفَرُوا الْمَلَائِكَةُ يَضْرِبُونَ وُجُوهَهُمْ وَأَدْبَارَهُمْ وَذُوقُوا عَذَابَ الْحَرِيقِ ○﴾ (8:50)

దైవదూతలు హతులైన అవిశ్వాసుల ప్రాణాలు తీస్తున్నప్పటి స్థితిని నీవు గనక చూడగలిగితే ఎంత బాగుండేది! వారు వారి మొహాలపైన, పిరుదుల పైని కొడ్తూ "ఇదిగో, కాల్చే శిక్షను అనుభవించండి" అని అన్నారు. (అన్ఫాల్ సూరా, 50వ సూక్తి)

﴿فَكَيْفَ إِذَا تَوَفَّتْهُمُ الْمَلَائِكَةُ يَضْرِبُونَ وُجُوهَهُمْ وَأَدْبَارَهُمْ﴾ (47:27)

దైవదూతలు వారి ఆత్మలను వశపరచుకునేటప్పుడు వారి మొహాలపై వీపులపై కొడ్తూ వారిని తీసుకువెళ్ళేటప్పుడు వారి పరిస్థితి ఎలా ఉంటుంది?"

(ముహమ్మద్ సూరా, 27వసూక్తి)

## 34వ అంశం :

అవిశ్వాసి ప్రాణం తీసేముందు దైవదూతలు అతన్ని విపరీతంగా హూంకరిస్తారు. అవమానకరమైన శిక్షకు గురికావలసి ఉంటుందనే "శుభవార్త" వినిపిస్తారు.

﴿وَلَوْ تَرَىٰ إِذِ الظَّالِمُونَ فِي غَمَرَاتِ الْمَوْتِ وَالْمَلَائِكَةُ بَاسِطُو أَيْدِيهِمْ أَخْرِجُوا أَنفُسَكُمُ الْيَوْمَ تُجْزَوْنَ عَذَابَ الْهُونِ بِمَا كُنتُمْ تَقُولُونَ عَلَى اللَّهِ غَيْرَ الْحَقِّ وَكُنتُمْ عَنْ آيَاتِهِ تَسْتَكْبِرُونَ ○﴾ (6:93)

https://teluguislam.net



ఈ దుర్మార్గులు మరణవేదనలో మునిగితేలుతూ ఉండగా, దైవదూతలు తమ హస్తాలను చాచి "ఇటుతెండి! బయటకు తియ్యండి మీ ప్రాణాలను, అల్లాహ్‌పై అపనిందను మోపి అన్యాయంగా కూసిన కూతలకూ, ఆయన ఆయతుల పట్ల తలబిరుసుతనం ప్రదర్శించినందుకూ ఫలితంగా ఈ రోజు మీకు అవమానకరమైన శిక్ష విధించబడుతుంది"అని అంటూ ఉండగా ఆ దృశ్యాన్ని నీవు చూడగలిగితే ఎంత బాగుంటుంది!

## 35 వ అంశం :

అవిశ్వాసి ఆత్మను వశపరచుకోవటం కోసం నల్లటి మొహాలుగల యాతనాదూతలు వస్తారు.

## 36వ అంశం :

అవిశ్వాసి ఆత్మ అతని శరీరం నుంచి తడి ఇనుపచువ్వ ఉన్ని నుంచి ఎంత కష్టంగా వేరవుతుందో అంత కష్టంగా బయటపడుతుంది.

## 37వ అంశం :

అవిశ్వాసి ఆత్మను చుట్టుకొని తీసుకెళ్ళటం కోసం యాతనాదూతలు తమవెంట కఫన్ తీసుకొని వస్తారు.

## 38వ అంశం :

ఈ భూమిమీద అత్యంతదారుణంగా కుళ్ళిన మృతదేహం నుంచి ఎలాంటి దుర్వాసన వస్తుందో అవిశ్వాసి ఆత్మనుంచి అంతకంటే ఎక్కువ దుర్వాసన వస్తుంది.

## 39వ అంశం :

ఆకాశం పైకి వెళ్ళినప్పుడు ఏయే దూతల దగ్గరి నుంచి ఆ ఆత్మ వెళ్తుందో వారందరూ దానికి శాపనార్థాలు పెడతారు.

## 40వ అంశం :

అవిశ్వాసి ఆత్మను అల్లాహ్ దగ్గరికి తీసుకెళ్ళటం కోసం మొదటి ఆకాశపు ద్వారం తెరువమని అడిగితే అక్కడి ద్వారపాలకులు ద్వారం తెరువటానికి నిరాకరిస్తారు.

## 41వ అంశం :

అవిశ్వాసి పేరు అన్నిటి కంటే క్రింది (అనగా ఏడవ) భూమి క్రింద ఉన్న సిజ్జీన్ (కారాగారపు) రిజిష్టరులో నమోదు చేయబడాలని అల్లాహ్ తరపు నుంచి ఆదేశమవుతుంది.

https://teluguislam.net



## 42వ అంశం :

సిజ్జీన్‌లో నమోదు చేయబడిన తర్వాత అవిశ్వాసి ఆత్మ మొదటి ఆకాశం నుంచి చాలా హీనంగా క్రిందికి విసిరేయబడుతుంది.

عَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ ' قَالَ : خَرَجْنَا مَعَ رَسُوْلِ اللّٰهِ ﷺ فِيْ جَنَازَةِ
رَجُلٍ مِنَ الْاَنْصَارِ ' فَانْتَهَيْنَا اِلَى الْقَبْرِ وَلَمَّا يُلْحَدْ بَعْدُ ' فَجَلَسَ رَسُوْلُ اللّٰهِ ﷺ وَجَلَسْنَا
حَوْلَهُ كَاَنَّمَا عَلٰى رُءُوْسِنَا الطَّيْرُ ' وَبِيَدِهٖ عُوْدٌ يَنْكُتُ بِهٖ فِي الْاَرْضِ فَرَفَعَ رَاْسَهٗ فَقَالَ :
((تَعَوَّذُوْا بِاللّٰهِ مِنْ عَذَابِ الْقَبْرِ)) مَرَّتَيْنِ اَوْ ثَلَاثًا ثُمَّ قَالَ (( وَ اِنَّ الْعَبْدَ الْكَافِرَ اِذَا كَانَ فِيْ
اِنْقِطَاعٍ مِنَ الدُّنْيَا وَ اِقْبَالٍ مِنَ الْاٰخِرَةِ نَزَلَ اِلَيْهِ مَلَائِكَةٌ سُوْدُ الْوُجُوْهِ مَعَهُمُ الْمُسُوْحُ
فَيَجْلِسُوْنَ مِنْهُ مَدَّ الْبَصَرِ ' ثُمَّ يَجِيْءُ ' مَلَكُ الْمَوْتِ حَتّٰى يَجْلِسَ عِنْدَ رَاْسِهٖ فَيَقُوْلُ :
اَيَّتُهَا النَّفْسُ الْخَبِيْثَةُ ' اُخْرُجِيْ اِلٰى سَخَطٍ مِنَ اللّٰهِ وَغَضَبٍ فَتَفَرَّقُ فِيْ جَسَدِهٖ فَيَنْتَزِعُهَا
كَمَا يُنْتَزَعُ السَّفُّوْدُ مِنَ الصُّوْفِ الْمَبْلُوْلِ ' فَيَاْخُذُهَا ' فَاِذَا اَخَذَهَا لَمْ يَدَعُوْهَا فِيْ يَدِهٖ طَرْفَةَ
عَيْنٍ حَتّٰى يَجْعَلُوْهَا فِيْ تِلْكَ الْمُسُوْحِ ' وَتَخْرُجُ مِنْهَا كَاَنْتَنِ جِيْفَةٍ وُجِدَتْ عَلٰى وَجْهِ
الْاَرْضِ فَيَصْعَدُوْنَ بِهَا فَلَا يَمُرُّوْنَ بِهَا عَلٰى مَلَاءٍ مِنَ الْمَلَائِكَةِ اِلَّا قَالُوْا : مَا هٰذِهِ الرِّيْحُ
الْخَبِيْثَةُ ؟ فَيَقُوْلُوْنَ : فُلَانُ ابْنُ فُلَانٍ ' بِاَقْبَحِ اَسْمَائِهِ الَّتِيْ كَانَ يُسَمّٰى بِهَا فِي الدُّنْيَا ' حَتّٰى
يُنْتَهٰى بِهَا اِلَى السَّمَاءِ الدُّنْيَا ' فَيُسْتَفْتَحُ لَهٗ فَلَا يُفْتَحُ لَهٗ ' ثُمَّ قَرَاَ رَسُوْلُ اللّٰهِ ﷺ ﴿ لَا تُفَتَّحُ
لَهُمْ اَبْوَابُ السَّمَاءِ ' وَلَا يَدْخُلُوْنَ الْجَنَّةَ حَتّٰى يَلِجَ الْجَمَلُ فِيْ سَمِّ الْخِيَاطِ ﴾ ( الاعراف :
40 )' فَيَقُوْلُ اللّٰهُ عَزَّ وَجَلَّ : اُكْتُبُوْا كِتَابَهٗ فِيْ سِجِّيْنٍ فِي الْاَرْضِ السُّفْلٰى ' ثُمَّ تُطْرَحُ
رُوْحُهٗ طَرْحًا ' ثُمَّ قَرَاَ : ﴿وَمَنْ يُشْرِكْ بِاللّٰهِ فَكَاَنَّمَا خَرَّ مِنَ السَّمَآءِ فَتَخْطَفُهُ الطَّيْرُ اَوْ
تَهْوِيْ بِهِ الرِّيْحُ فِيْ مَكَانٍ سَحِيْقٍ (الحج : 31) ﴾رَوَاهُ اَحْمَدُ (حسن)

హజ్రత్ బరా బిన్ అజిబ్ (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఒక అన్సారీ వ్యక్తి అంత్యక్రియలకు వెళ్ళాం. సమాధి దగ్గరికి వెళ్ళినప్పటికి సమాధి త్రవ్వటం ఇంకా పూర్తి కాలేదని తెలిసింది. దైవప్రవక్త (సల్లం) కూర్చున్నారు. మేము కూడా అక్కడే ఆయన చుట్టూ మా తలల మీద పక్షులు కూర్చొని ఉన్నాయా అన్నంత (నిశ్శబ్దంగా) కూర్చున్నాం. దైవప్రవక్త చేతిలో ఒక బెత్తం ఉంది. దాంతో ఆయన నేలమీద గీకుతూ (ఏదో ఆలోచించుకుంటూ) ఉన్నారు. కాసేపటికి తల పైకెత్తి "సమాధి శిక్ష నుంచి దేవుని శరణు వేడుకోండి" అని అన్నారు. ఇదే మాట ఆయన రెండు మూడుసార్లు అన్నారు. ఆ తర్వాత ఇలా చెప్పటం మొదలుపెట్టారు: అవిశ్వాసి ప్రపంచాన్ని వీడి

https://teluguislam.net



పరలోకంవైపు వెళ్ళినప్పుడు అతని దగ్గరికి కొందరు దూతలు వస్తారు. వారి మొహాలు నల్లగా ఉంటాయి. వారి దగ్గర కఫన్ ఉంటుంది. ఆ దూతలు కనుచూపుమేరలోకి వచ్చి కూర్చుంటారు. తర్వాత మృత్యుదూత (ఇజ్రాయీల్)వచ్చి అవిశ్వాసి తల దగ్గర కూర్చుంటాడు. అతనితో "ఓ నీచాత్మా! దైవాగ్రహం వైపుకు పద" అని అంటాడు. ఆత్మ శరీరంలో మరింత ముకుళించుకుపోతుంది. దైవదూతలు దాన్ని తడి ఉన్నిలో నుంచి ముళ్లున్న ఇనుపచువ్వను బయటికి తీసినట్లు తీస్తారు. దాన్ని బయటికి తీసిన తర్వాత అది మృత్యుదూత చేతిలో ఒక క్షణమైనా ఉంటుందో లేదో మిగతా దూతలు వచ్చి దాన్ని (కఫన్‌లో) చుట్టుకుంటారు. ఆ ఆత్మనుంచి భూమిమీద అత్యంత దారుణంగా కుళ్ళిన మృతదేహం నుంచి ఎలాంటి దుర్వాసన వస్తుందో అలాంటి దుర్వాసన వస్తూ ఉంటుంది. దూతలు దాన్ని తీసుకొని పైకి వెళ్తారు. (దారిలో) ఎక్కడెక్కడయితే దైవానికి సన్నిహితులైన దూతలు కలుసుకుంటారో వారందరూ "ఈ దుర్గంధం ఏ(నీచమైన) ఆత్మది?" అని అడుగుతారు. అందుకు సమాధానంగా దూతలు "ఇది ఫలానా అతని కుమారుడైన ఫలానా వాడి ఆత్మ" అని చెబుతారు. ప్రపంచంలో అతన్ని పిలిచే పేర్లలో అత్యంత చెడ్డ పేరును పేర్కొంటారు దైవదూతలు. దాన్ని తీసుకొని ప్రపంచపు ఆకాశం దగ్గరికి చేరుకుంటారు. అక్కడికి వెళ్ళి ద్వారం తెరువమని అడుగుతారు. కాని ద్వారం తెరువబడదు.

తర్వాత దైవప్రవక్త (సల్లం) (దివ్య ఖుర్‌ఆన్‌లోని) ఈ సూక్తి పఠించారు: వారి కొరకు ఆకాశ ద్వారాలు తెరువబడవు. సూది రంధ్రం గుండా ఒంటె దూరిపోవటం ఎంత అసంభవమో వారు స్వర్గంలోకి పోవటం కూడా అంతే అసంభవం."

(అరాఫ్ సూరా, 40వ సూక్తి)

తర్వాత అన్నిటికంటే క్రింది భూమిలో ఉన్న సిజ్జీన్ (కారాగారం)లో దానిని నమోదు చేయమని అల్లాహ్ తరపు నుంచి ఆదేశం అవుతుంది. ఆ తర్వాత అవిశ్వాసి ఆత్మ చాలా హీనంగా భూమి పైకి విసరివేయబడుతుంది.

ఇక్కడివరకు చెప్పిన తర్వాత దైవప్రవక్త (సల్లం) దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ సూక్తి పఠించారు: "ఇతరులను అల్లాహ్‌కు భాగస్వామిగా చేసేవాడు ఆకాశం నుండి క్రింద పడిపోయినట్లే. అతనిని ఇక పక్షులైనా తన్నుకుపోతాయి లేదా గాలి అతన్ని ముక్కలు ముక్కలయ్యే ప్రదేశంలో విసరివేస్తుంది"(హజ్ సూరా. 31వ సూక్తి) (అహ్మద్-హసన్)[1]

## 43వ అంశం :

**అవిశ్వాసి ప్రాణం తీసేముందు దైవదూతలు అతనికి దైవశిక్ష, దారుణమైన**

1) ముహియుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గాబ్ వత్తర్‌హీబ్ నాల్గో సంపుటి 5221వ హదీసు.

https://teluguislam.net



పర్యవసానాల 'శుభవార్త' వినిపిస్తారు. అందువల్ల అవిశ్వాసి అల్లాహ్ దగ్గరికి వెళ్ళటానికి అయిష్టపడతాడు.

సూచన : 15వ అంశం క్రింద ఉన్న హదీసు చూడండి.

## 44వ అంశం :

విశ్వాసి ఆత్మను వశపరచుకునేముందు దైవదూతలు దానితో ఇలా అంటారు: "ఓ నీచాత్మా! నీవు నీచమైన శరీరంలో ఉండేదానివి, ఇప్పుడు అవమానకరస్థితిలో బయటికి రా. ఈ రోజు నీకు (నరకపు) సలసలకాగే నీరు, చీము, ఇతర శిక్షల శుభవార్త ఉంది".

సూచన:- 29వ అంశం క్రింద ఉన్న హదీసు చూడండి.

## 45వ అంశం :

అవిశ్వాసి ఆత్మ తాలూకు దుర్వాసన తగలగానే దైవదూతలు దానికి శాపనార్థాలు పెడతారు.

సూచన :- 30వ అంశం క్రింద ఉన్న హదీసు చూడండి.

## 46వ అంశం :

అవిశ్వాసి ఆత్మను సిజ్జీన్ వైపు తీసుకెళ్ళేటప్పుడు భూమి ద్వార పాలకులైన దూతలు దాని దుర్వాసనను తీవ్రంగా అసహ్యించుకుంటారు.

సూచన :- 24 నుంచి 27 అంశాల క్రింద ప్రస్తావించబడిన హదీసులు చూడండి.

